INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(4), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.07.70
www.ijmer.in

# వనసీమల్లో సంచార జాతులు- ఒక పరిశీలన

డా॥ రామావత్ కుసుమ కుమారి
అసిస్టెంట్ ప్రొఫెసర్ తెలుగు
డా॥వి. యస్. కృష్ణా గవర్నమెంట్ డిగ్రీ ,పి. జి కాలేజి
కళాశాల(అటానమస్), విశాఖపట్టణం
చరవాణి-9963625639

పరిచయం:

విశ్వం నుండి భూమి ఉద్భవించి కొన్నికోట్ల సంవత్సరాలు అవుతుందని శాస్త్రజ్ఞుల ఊహ అయితే, భూమి ఉద్భవించినపుడే భూమిలో జీవకోటి పుట్టలేదు. కాలక్రమేణ చెట్లు,జంతువులు,మానవుడు ఉద్భవించారు. కొన్ని దశలలో యివి క్రమవికాసానికి చెందాయి. మానవుడు ఆవిర్భవించిన తరువాత ఒక జంతువు వలె అడవుల్లో,కొండల్లో,కోనల్లో తిరుగుతూ ఆకులు,కాయలు,దుంపలు,పచ్చిమాంసాన్ని తింటూ జీవించేవాడు. ఈ దశను ఆటవిక దశ అని చెప్పవచ్చు.

ప్రకృతిలో సంభవించే చిత్రవిచిత్ర పరిణామాలను ఆశ్చర్యంగా,ఆసక్తిగా పరిశీలించేవాడు. క్రమేపి ఒంటరి జీవితాన్ని విడిచిపెట్టి సామూహికంగా జీవించడం మొదలుపెట్టాడు. తనలో కలిగే ఆలోచనలు, భావాలను మూగసైగల ద్వారా,కొన్ని శబ్దాలు ద్వారా తెలియజేసేవాడు. పదునైన రాళ్లతో,మొన తేలియున్న కర్రల సహాయంతో జంతువులను వేటాడి, చంపి,కాల్చితినడం మొదలుపెట్టాడు. ఈ రాళ్లతో,కర్రలతో చేసిన పనిముట్ల సహాయంతో కొత్తజీవితానికి నాంది పలికాడు.

నేటి నాగరిక ప్రపంచానికి దూరంగా అడవుల్లో నివసిస్తూ తమదైన సంస్కృతి,సంప్రదాయాలను పాటిస్తూ సహజమైన ప్రకృతిలో పుట్టి, ఆ సహజ ప్రకృతిలోనే పెరిగి,ఆ ప్రకృతిలోనే లీనమయిపోయే తెగలను ఆటవిక తెగలుగా చెప్పవచ్చునని ఆచార్య జర్రా అప్పారావు నిర్వచించారు.

గిరిజనులు శారీరక,భౌతిక లక్షణాలలో భాష,మత విధానాలలో సాంఘిక,ఆర్థిక,సాంస్కృతిక అంశాలలో నాగరికుల కంటే ఎంతో వ్యత్యాసాన్ని కలిగి ఉన్నారు. సాధారణంగా గిరిజన సమాజాలు చిన్నవిగా ఉంటాయి. వీరి ఆలోచనలు పరిమితంగా ఉంటాయి. గిరిజనుల సంప్రదాయాలు ఆచారవ్యవహారాలు ప్రత్యేకమైనవి.

ఆంధ్రరాష్ట్రంలో అన్ని రకాలుగా వెనుకబడిన వారు ప్రకృతిపురుషులు(ఆదివాసులు). రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా ఆహార-ఆరోగ్య విషయాలలోనూ పేదతరగతుల స్థాయికి కూడా వీరు నోచుకోలేదు. ఏ ఇబ్బంది వచ్చినా,కష్టం వచ్చినా తొలుత నష్టపోయేది వీరే.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(4), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.07.70
www.ijmer.in

ఆంధ్రదేశం మొత్తం జనాభాలో వీరి జనాభా సుమారు 45లక్షలు. దక్షిణాది రాష్ట్రాలలో ఆదివాసీల జనాభాలో ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానంలో ఉంది.రాష్ట్రంలో ఆదివాసీ సమూహాలు అన్ని జిల్లాల లోనూ వ్యాపించి ఉన్నారు.1 విశాఖపట్నం 2 శ్రీకాకుళం 3 విజయనగరం 4 తూర్పుగోదావరి 5 పశ్చిమగోదావరి జిల్లాల్లో ఎక్కువగా నివసిస్తున్నారు.

**బంజారా**

వీరు భారతదేశంలో అనేక ప్రాంతాల్లో నివసిస్తున్నారు. వీరి మూలస్థానం రాజస్థాన్,అక్కడ నుంచి వీరు వలసవచ్చి జీవనోపాధి కోసం వివిధ ప్రాంతాల్లో నీటి పరివాహక ప్రాంతాల్లో ఆవులను మేపుతూ,చేపలు పట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారు.నూలు వడకడం,పురికోసలు తయారుచేయడం,సొంతంగా భూమిని సాగుచేసి వ్యవసాయం చేసుకొని జీవిస్తూ ఉంటారు. అప్పుడప్పుడు ఉప్పు,సుగంధద్రవ్యాలు అమ్ముకుంటూ వలసజీవితాన్ని గడుపుతూ తిరుగుతుంటారు.వీరి ఆరాధ్యదైవాలు మేరామా,తొల్జామాత,శీట్లాలను ఎక్కువగా ఆరాధిస్తారు.వీరి ఆరాధ్య గురుదైవం సంత్ శ్రీ సేవాలాల్మహరాజ్.వీరికి తమదైన ప్రత్యేక బంజారా భాష ఉంటుంది.వీరు కష్టనష్టాల్లో ,సుఖదు:ఖాల్లో ఎక్కువగా పాటలను ఆశ్రయిస్తారు.

**చెంచు**

చెంచులు ప్రధానంగా కృష్ణానదికి ఇరువైపుల ఉన్న నల్లమల అటవీ ప్రాంతంలో జీవనం సాగిస్తున్నారు. చెంచులు అటవి చెంచులు,ఉరిచెంచులు అని రెండు రకాలుగా ఉన్నారు. అడవి చెంచులు నల్లమల అడవులలోనే నివసిస్తున్నారు.వీరిని కొండచెంచులు అనికూడా అంటారు.కొంత చెంచులు కృష్ణ,నెల్లూరు,ప్రకాశం జిల్లాల్లో నివసిస్తున్నారు.వీరి శరీర నిర్మాణం బట్టి ఆస్ట్రోలాయిడ్,నిగ్రిటోలాయిడ్ జాతికి చెందినవారు, వీరు తెలుగుభాషను మాట్లాడతారు. వీరి ప్రధాన వృత్తి వేట స్త్రీపురుషులు ఇరువురు కలసి వేటకు వెళ్తారు.వీరి ఆరాధ్య దేవుళ్ళు “చెంచుమల్లన్న,రెల్ల మైసమ్మ,లింగమయ్య,పోచమ్మ,పోతురాజు,ఎల్లమ్మలను పూజిస్తారు.

**గదబలు**

శ్రీకాకుళం,విజయనగరం,విశాఖపట్టణం జిల్లాలలో కనిపిస్తారు. వీరిలో బోడో గుటోచ్కతేరి కిల్లోయి తదితర ఉపతెగలున్నాయి.గదబల్లో పెద్దను నాయక్ అంటారు.పోడువ్యవసాయం,అటవి ఉత్పత్తుల సేకరణ ప్రధాన వృత్తులు. సంకు దేవుడు పెద్ద దేవుడు,జాకిరే దేవతలను పూజిస్తారు. బరికా అనే గ్రామ సేవకుడు ఉంటాడు.దేసరి అనే పూజారి కర్మకాండలను నిర్వహిస్తాడు.

**గౌడ**

గౌడలు సంచార జీవితాన్ని గడుపుతారు.శ్రీకాకుళం,విశాఖపట్టణం,విజయనగరం జిల్లాల్లో వ్యాపించి ఉన్నారు. ఒడియా భాషను మాట్లాడతారు.పోడు వ్యవసాయం చేస్తారు. గౌడలలో గోపిగౌడ,అపోర్టుగౌడ,చిట్టి గౌడ,సెల్లకోండియా గౌడ తదితతర తెగలు కనిపిస్తాయి.శ్రీకృష్ణుని సంతతిగా చెప్పుకుంటారు.జంధ్యాన్ని ధరిస్తారు. సోమ,మంగళవారాల్లో నిశాని దేవత,సంకుదేవత,జాకరదేవత,నందిదేవతలను పూజిస్తారు.పశుపోషణ ద్వారా పాలు,పెరుగు,నెయ్యిని తయారుచేసి అమ్ముతుంటారు.కుల పంచాయితీ ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటారు. జాతపు తెగకు చెందిన ఆదివాసీలు శ్రీకాకుళం,విజయనగరం జిల్లాలో ఎక్కువగా నివసిస్తున్నారు. వీరు జాతాపు భాషను మాట్లాడతారు.నాటుసారాయి తయారీ చేయడంలో సిద్ధహస్తులు.స్త్రీపురుషులు ఇరువురు మద్యపానం

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(4), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.07.70
www.ijmer.in

తీసుకుంటారు.వీరిలో కొండజాతులు,పుల్లెజాతులు అని రెండు రకాలుగా ఉంటారు. వీరిలో మంగళసూత్రం కట్టే సంప్రదాయం ఉంది.

**కొండరెడ్లు**

కొండరెడ్లు గోదావరి,ఖమ్మం జిల్లాలో ఉన్నారు. అడవిదున్నలను వేటాడటంలో వీరు సిద్ధహస్తులు.వాటి మాంసాన్ని ఆహారంగా తీసుకుంటారు.కొమ్ములను అందంగా నెమలి ఈకలతో అలంకరించి తలపై పెట్టుకొని నృత్యాలు చేస్తారు.కొండవాలు ప్రదేశంలో నివానం ఉంటారు.తెలుగు మాట్లాడతారు. ముత్యాలమ్మ,భూదేవత,గంగమ్మ దేవతలను కొలుస్తారు. అటవీ ఉత్పత్తుల సేకరణ వీరి ప్రధానవృత్తి, కులపెద్ద పూజారిగా వ్యవహరిస్తారు.

**కోయ**

గోదావరి పరివాహక ప్రాంతపు అడవులలో ఈ తెగ నివాసం ఉంటున్నారు.వీరి ప్రధాన వృత్తి వ్యవసాయం,కోయ భాషను మాట్లాడతారు.కోయలు,రాచకోయలు,నున్నెకోయలు,తుమ్మకోయలు, భాషకోయలు,మూసకోయలు,గట్టుకోయలు,బండకోయలు,గండకోయలు,చెంచుకోయలు అనే తెగలు కలవు. వీరి నివాస ప్రాంతాలను గూడెములు అంటారు.

**ఖోందు**

శ్రీకాకుళం,విజయనగరం,విశాఖపట్టణం జిల్లాల్లో ఎక్కువగా దట్టమైన అరణ్యప్రాంతాలలో నివాసాలు ఏర్పరచుకుంటారు.వీరిని సామంత,కోదు మొదలైన పేర్లుతో కూడా పిలుస్తారు. వీరు మాట్లాడే భాష 'క్యూంగా'అని అంటారు. వీరి ప్రధాన వృత్తి వ్యవసాయం. జంతువు కూర దొరికితే ఆరోజు పండగే. మానవుని ఆహార విధానాలు తాను జీవించే ప్రకృతి పరిసరాల మీద,సంస్కృతి జనసంఖ్యమీద ఆధారపడుతుంది. అడవిలో పెరిగే ఆకులు,దుంపలు,జంతువులపై ఆధారపడి పండిన కొద్ది పంటను అతి జాగ్రత్తగా వాడుకొని జీవిస్తుంటారు.

***ఆదివాసులు – ఆభరణాలు*** :

మనిషికి తిండి తరువాత కావల్సింది వేసుకోవడానికి బట్టలు,తరువాత అలంకరించుకోడానికి ఆభరణాలు. వేసుకునే దుస్తులు,ఆభరణాల వల్ల కూడా ఆ జనసమూహం ఏ ప్రాంతానికి చెందినదో వారు తెలుసుకోవచ్చును. ఆదివాసీల ఆభరణాలు,అలంకారాలు ప్రాచీన మానవునికి ప్రాతినిధ్యం వహిస్తుంటాయి. కోయ వారు చూడగానే గుర్తుపట్టగల రీతిలో తలగుడ్డ,పంచె, పైపంచె ధరించి కలకాలం గుర్తుండేలా వస్త్రధారణ చేస్తారు.

చెంచులు వీలైనంత తక్కువ వస్త్రధారణ చేస్తారు.వీరిలో పురుషులు గోచి(కౌపీనం) కట్టుకుంటారు. స్త్రీలు కొంచెం పెద్ద వస్త్రాన్ని మొలకుచుట్టుకుంటారు.బంజార తెగకు చెందిన స్త్రీలు వస్త్రధారణ ఇతరుల కంటే భిన్నంగా ఉండి ప్రత్యేకత చాటుతారు.అద్దాలచే పూసలదండ అలంకరించబడిన వస్త్రాలు వేసుకుంటారు. పురుషులు దోవతి ధరించిన తలపాగ చుట్టుకుంటారు. ఇపుడిప్పుడే ఆదివాసీల వస్త్రధారణ మార్పులు వస్తున్నాయి. ఆదివాసి స్త్రీలు వెండి, బంగారంతో చేసిన ఆభరణాలే కాకుండా అడవిలో దొరికే అందమైన రాళ్లు,పూసలు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(4), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.07.70
www.ijmer.in

కూడా ఆభరణాలుగా చేసుకొని ధరిస్తారు. రూపాయి నాణేలు కూడా ఉంగరాలుగా చేసుకుని ధరిస్తారు. చెవులకు నాగుళ్ళు ధరిస్తారు,ముక్కుకు కమ్మలు ధరిస్తారు. బంజార జాతి స్త్రీలు చేతినిండా దంతపుగాజులు,మెడకు వెండితో చేసిన హారాలు,కాళ్లకు కడియాలు ధరిస్తారు.

***ఆదివాసులు వేడుకలు,వినోదాలు*** :

జీవనసమస్యలతో అలసిపోయిన మానవుడు విశ్రాంతి కోసం,వినోదం కోసం ఏర్పరచుకొన్నవే ఆటలు,జీవితాన్ని నాటకరంగంగా కొందరు భావిస్తే జీవితాన్ని ఆటగాతీసుకునేవారు కొందరు ఆహ్లాదకరమైన వాతావరణం విరామసమయం ఎవరినైన ఆటలకు పురిగొల్పడం సహజం. పరిసరాలననుసరించి సంస్కృతిననుసరించి ఆటల్లో మార్పులుండవచ్చు కానీ ఆటలు లేని సమాజం మాత్రం ఏ దేశంలో ఉండదు. ఆదివాసులు కోడి పందేలు,బొంగరాలాట,కోతిఆట(కోతాట),పులి-మేక ఆట,చింతపిక్కలాట మొదలైనవి వీరి వినోద క్రీడలు.

***ఆదివాసీల పండగలు*** :

మానవుని ఆవిర్భావం జరిగిన తరువాత ఆనందోత్సవాలు ప్రదర్శించే సంఘటనలు క్రమంగా పండగలుగా మార్పు చెందాయి. పండగలు వాటి ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. గంగాదేవి పండగలో బూతుపాటలు పాడకపోతే గంగాదేవి సరదాగా ఉండదని వీరి బలమైన నమ్మకం. జొన్నలు, సామలు,మామిడి కాయలు పండే సమయంలో పండగలు చేసుకుంటారు. పండగలు చేయకుండా పంటల్ని తింటే పులి కరుస్తుందని వీరి నమ్మకం. ప్రతిపంట చేతికి వచ్చినపుడు పండగలు చేయడం ఆదివాసులఆనవాయితీ,పండగలు చేయకుండ పంటలు తింటే నోరు(మూతి) వంకర పోతుందని లేదా పులి కరుస్తుందని వీరి నమ్మకం. సాధారణంగా ఒక్కొక్క నెలలో ఒకటి,రెండు పండగలు వస్తాయి. నందిపండగ,ప్రస్ పొరబ్- సంక్రాంతి పండగ,కొత్రకొత్త, (చోయ్‌ట్ పోరాబ్,ఇటుకల పండుగ),బోమ్‌సరాగ్‌పొరాబ్(విశాఖపండగ),ఒసన్ పొరాబ్ (ఆశ్వీజపండగ), ఏలంకంకోతలు, దియలి పొరబ్,అనడ్ పొరబ్(ఆషాడపండగ),డోస్‌రపోరబ్ (దసరాపండగ).


***ఆదివాసీల మతం*** :

ఆదివాసులు నివసించే క్లిష్టపరిసరాలు పరిమిత వనరులు తమ జీవనానికై ప్రకృతిలో పోరాడవలసిన అవసరాన్ని కలుగజేసాయి. సామాన్య ప్రాపంచిక వివరణకు లొంగని ఆకస్మాత్తుగా జరిగే సంఘటనలు,మరణం ఇత్యాదులు వారిలో అలౌకికశక్తి మీద నమ్మకాన్ని పెంపొందింపజేసాయి. ఈ శక్తితో వారు రెండు రకాలైన సంబంధాలు నడుపుతారు.

1. మంత్రాల ద్వారా ఈ శక్తిని లొంగదీసుకుని మంచి లేదా దుష్కార్యాలకుపయోగించుకోవడం.

2. ఈ శక్తిని పూజాపునస్కారాల ద్వారా సంతుష్టింపజేసి తమ అధిష్టాన్ని నెరవేర్చుకోవడం, ఆదివాసీల విషయంలో ఇంద్రజాలం కూడా మతంలో భాగమే.

ప్రకృతిని శక్తిగా నమ్మడం,ప్రకృతిని ఆరాధించడం ఆదిమజాతులలో సామాన్యం. సూర్యచంద్రుల్ని భూమిని సృష్టికర్తలని నమ్మడం. సంతాల్,మండా సమాజాలలో సూర్యుడిని 'సింగ్‌బోంగా' అంటే ప్రధాన దైవంగా భావిస్తారు. మేరియా మరియా కుటియ గోండ్లు భూమిని ప్రథమ దైవంగా పరిగణిస్తారు. దేవుని గురించి, భూతపిశాచాల గురించి ఆదిమజాతులన్నింటిలోనూ నమ్మకాలు ఉన్నవి. ఆర్థికస్థాయిలో విశ్వాసాలు ఏ దశలో ఉన్నప్పటికీ ఈ నమ్మకాలు మాత్రం ఆదిమజాతులలో కనిపించకమానవు.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(4), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.07.70
www.ijmer.in

ఆదిమ జాతులలో గ్రామాలలో పలుదేవతలకు నివాస స్థానాలుంటాయి. ఇవి చాలా పవిత్రస్థానాలుగా పరిగణించడం జరుగుతుంది.ఆదిమజాతులు నమ్మే భూతశక్తులు అవి మనుషులతో గల సంబంధాలు మీద ఆధారపడతాయి. 1సంరక్షక భూతాలు 2ఉదార పూజిత భూతాలు 3దుష్టశక్తులు 4పితృశక్తులు. సంరక్షక శక్తులు గ్రామదేవతలు గ్రామాన్ని రక్షిస్తాయని నమ్మకం. అందువల్ల ఈ శక్తుల్ని గ్రామ ప్రజలంతా సామూహికంగా పూజిస్తారు.ముండా సమాజంలో ఈ శక్తులన్నింటినీ కలిపి బోంగ్‌కో దేములు అంటారు. వారిలో ముగ్గురు దేవతలు ముఖ్యం–దిసేలి,బోంగా జహేర్ బురి,చాందీ బోంగా అనేవారు గ్రామాన్ని సంరక్షిస్తారు.వీటికి పూజలు చేయడం,ఉత్సవాలు చేయడం,బలులు ఇవ్వడం చేస్తారు.ఆదిమజాతుల్లో గుర్తించబడిన చాలా శక్తులు ఉదార అతీతమైనవే.ఇంతకుముందు చెప్పినట్టుగా చెట్లు,చేమలు,నదులు,కొండలు,వనాలు దైవశక్తులుగానూ రాళు ్లరప్పలు,వృక్షాలు శక్తిస్వరూపాలుగానూ భావించి అర్చించడం వీరి మతం.

***<u>ఆదివాసీల నమ్మకాలు</u>*** :

ఆదిమసమాజంలో ఆధిష్టాన దైవంతో పాటు అనేక దైవశక్తులపై ఎక్కువగా నమ్మకం పెంచుకుంటారు.ఆదివాసీల నమ్మకాలు ఎక్కువగా ప్రకృతి శక్తులనుంచి తమను తాము రక్షించుకోవడం కోసం, సులభంగా వేటాడడానికి,పోడు వ్యవసాయం సక్రమంగా సాగడానికి ప్రకృతిలోని కనబడని శక్తులనుపూజించడం,బలులు ఇవ్వడం జరుగుతుంది. వీరి జీవితంలో జరిగే ప్రతిసంఘటన ఏదో నమ్మకాన్ని కల్గి ఉంటుంది. అధికంగా పంటలు పండడానికి ,రోగాలు నయంకావడానికి వీరు ఎన్నో పూజలు–, జంతుబలులు,నరబలులు ఇచ్చి తద్వారా ప్రకృతి తమ వశం చేసుకోవడానికి ప్రయత్నిస్తారు.వీరిలో స్వప్న సంబంధిత నమ్మకాలు ఇవి నిద్రమైపోయినపుడు వచ్చే నమ్మకాలు,ఉదయం తెలవారీగానీ వచ్చే నమ్మకాలు(కల) నిజంగా జరుగుతాయని వీరు నమ్ముతారు.అర్ధరాత్రి వచ్చే కలలు భయంకర కలలని,అవి ప్రాణహాని చేస్తాయని వీరు భయపడతారు.

□రాత్రిపూట పెళ్లి చేసుకున్నట్టుగా కలవస్తే ఉదయం తమ కుటుంబం వారుకానీ, చుట్టుపక్కల వారుగానీ చనిపోతారని నమ్ముతారు.

□రాత్రిపూట తెల్లని ఏనుగులు,గుర్రాలు ఎక్కినట్టు కలవస్తే మంచి జరుగుతుందని వీరి నమ్మకం చనిపోయినట్లు కల వస్తే ఆయుష్షు పెరుగుతుందని వీరి నమ్మకం.

□బియ్యం తినడం వలన పచ్చకామెర్లు వస్తాయని నమ్మకం

□ఇంటి గుమ్మం దగ్గర చీపురుకట్టను వుంచితే అది చెడ్డవారిని(మంత్రగాళ్లు) తరిమివేస్తుందని నమ్మకం

□దెబ్బ తగిలినపుడు కంపురొడ్డ మొక్కల నుండి రసం తీసి గాయానికి పూస్తారు.

□దీపంతో చుట్ట కాల్చరాదు,అలా కాల్చినవారు గుడ్డివారు అవుతారని వీరి నమ్మకం.

□ఇంటి గుమ్మం పట్టి వేలాడకూడదు,దానిపై దెయ్యం ఉంటుందని నమ్మకం

□భూమిని రాత్రి సమయంలో తవ్వకూడదని వీరి నమ్మకం

□పంట పొలాలలో తమ్మికొయ్యలు పాతడం వలన పంట చీడపురుగుల నివారణ అవుతుందని వీరి నమ్మకం

□పెళ్లికి ముందు గోర్లు తియ్యకూడదు,పెళ్లికి ముందు గోర్లు తీస్తే తొందరగా పెళ్ళి జరగదని వీరి నమ్మకం

□మనిషి పడుకున్నప్పుడు దీపం తల పక్కన ఉంచరాదు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(4), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.07.70
www.ijmer.in

□చీపురుతో కొడితే మనిషి ఎండిపోతాడు,చీపురును గానీ రోకలిని గానీ దాటరాదు.

□ఉరుములు ఉరుముతున్నప్పుడు ఇంట్లోకి జెర్రెలు వస్తే లక్ష్మీదేవి అని వీరి నమ్మకం

□రాత్రి వేళలో ఉప్పును అప్పుగా ఇవ్వరాదు

□రాత్రిపూట తల దువ్వుకోరాదు,సూర్యాస్తమయ సమయాల్లో చంటి పిల్లల్ని బయట తిప్పకూడదు. గుమ్మడికాయలను చూపుడి వేలుతో చూపించరాదు

□తల వెనుక రెండు చేతులూ వేసుకోరాదు,అలా వేసుకుంటే ఇంటికి అరిష్టం కల్గుతుందని వీరి నమ్మకం

**ముగింపు:**

ఈ విధంగా ఆదివాసులు శకునాలు,నమ్మకాలు ఎక్కువగా నమ్ముతారు. ఈ విధంగా ఆదివాసుల జీవనవిధానం అనేక రకమైన ఆచారసాంప్రదాయాలు,సంస్కృతి విధానాలు వలన నిష్కల్మషమైన జీవనవిధానం సాగిస్తూ ఎవరికీ హాని చేయకుండా ప్రకృతిని దైవంగా నమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. అటువంటి ఆదివాసీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వాటిలో పేదరికం,నిరక్షరాస్యత, మూఢ నమ్మకాలు వంటివి. ఈ కారణాల వలన ఆదివాసీలు తలసరి మానవ అభివృద్ధి సూచిలో చాలా దిగువస్థాయిలో ఉన్నారు.

ఆదివాసీలలో చైతన్యం కలిగించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవాలని,వారి అక్షరాస్యతను పెంపొందించే కార్యక్రమాలు చేపట్టి పేదరికంను తగ్గించుటకు అనేక రకాలైన సబ్సిడి పథకాలను ప్రవేశపెట్టి ఆదివాసీ పేదరిక నిర్మూలనకు కృషి చేయాలి. ఆరోగ్యపరమైన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. ఆదివాసీల శారీరిక ఆరోగ్య శుభ్రత పట్ల అవగాహన కల్గిస్తూ ఆదివాసీల మూఢనమ్మకాల పట్ల చైతన్యం కల్గింపజేయాలి. అప్పుడే ఆదివాసీలు నాగరిక సమాజంలో ఒక భాగంగా జీవనం సాగిస్తారు. ఆనంద జీవనవిధానం సాగిస్తారు.

ఆధారగ్రంథాలు:

1. గిరిజన సంస్కృత సాహిత్యం- డా॥ పి రమేష్ నారాయణ
2. భారతీయ గిరిజన సంస్కృతి సమాజం- తెలుగు అకాడమి
3. తెలుగు గిరిజన సాహిత్యం- శక్తి శివరామకృష్ణ
4. ఉచిత గురుకుల్ ఎడ్యుకేషన్ అనువర్తనం